## అంబరాన్ని తాకిన కాంగ్రెస్

# ఆవిర్భావ సంబురం..

## కేక్ కట్ చేసి.. బెలూన్లు గాలిలోకి వదిలి..



- పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు
- పార్టీ జెండా ఆవిష్కరించిన పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, నాగా సీతారాములు
- దేశ అభ్యున్నతికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి
- గడిల దొరలను గడగడలాడించిన ఘనత కాంగ్రెస్‌ది
- రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ఎంపి ఎన్నికల్లో పనిచేయాలి
- డిసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చిన ఘనత కాంగ్రెస్‌ది..
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు




**పాల్వంచ, డిసెంబర్28(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు 138 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భ దినోత్సవాన్ని అంబరాన్ని తాకేలా కాంగ్రెస్ ఆవిర్భావ సంబురాలు నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఎంతో ఘనంగా కేక్ కటింగ్ చేసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బెలూన్లు గాలిలోకి వదిలి అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడీల పాలన సామ్రాజ్యాన్ని కూలదోసి సామాన్య ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన అద్భుతమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతం త్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలా డించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైల్లలో మగ్గి దేశానికి



స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు.

50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం వారి నిస్వార్ధ సేవతోనే నేడు మనం స్వతంత్ర దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తూ జీవిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 139 ఏళు ్లగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నిలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు.. పార్టీలోని నాయకులు కారణమ న్నారు. సోని యమ్మ, పీవీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమిం చారని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన, తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చా మన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు. రాహుల్ గాంధీ త్వరలో చేపట్టే యాత్రను విజయవంతంగా చేపట్టాలని, ప్రతి కార్యకర్త తమ వంతు సహకారం అందించాలని కోరారు.

పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్యకి, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములుకి, హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ఘన చరిత్రను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐతా గంగాధర్, ఎర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, బాలనేని నాగేశ్వర్రావు, మల్లికార్జున్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లపు యాకయ్య, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీం పాషా, పాల్వంచ మండల అధ్యక్షులు కె వెంకన్న, సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెంటెం రాము, పాల్వంచ పట్టణ మహిళ నాయకురాలు శ్రీలక్ష్మి, ఐఎన్టియుసి నాయకులు జలీల్, యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్రరాజు విజయ్, బట్టు మురళి, గిరి, వీరన్న, దేవా, ఓల్లపల్లి రాంబాబు, మైనార్టీ నాయకులు చాంద్ పాషా, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.




